నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

ఆదివారం 10 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 10, 2023 | RANGAREDDY | పేజీలు PAGES : 8

## కొలువుదీరిన కొత్త సభ్యులు

- కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ
- ముందుగా సీఎం రేవంత్‌రెడ్డి తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు



ప్రమాణ స్వీకారం కోసం అసెంబ్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి ఆహ్వానం పలుకుతున్న అధికారి

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా సీఎం రేవంత్‌రెడ్డి, తర్వాత డిప్యూటీ సీఎం, మంత్రులు.. ఆ తర్వాత ఎమ్మెల్యేలతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఈ సమావేశాలు 14వ తేదీకి వాయిదా పడ్డాయి. ఆ రోజున వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నది.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

## జనసంద్రం

### ఆలయాలకు కార్తిక శోభ

కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. రెండో శనివారం సెలవురోజు కావడంతో పలు ఆలయాలు జనసందోహంగా మారాయి. గుండాల్లో స్నానాలు చేసి పరమశివుడికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. శనివారం మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామ సమీపంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వరాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ

## 'కార్తికం' ఎఫెక్ట్.. చికెన్ అగ్గువ



- అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో మొన్నటివరకు హై ప్రైస్
- కార్తికమాసం కావడంతో సగానికి తగ్గిన ధరలు
- రంగారెడ్డి జిల్లాలో కిలో చికెన్ రూ.157
- రానున్న రోజుల్లో మరింత తగ్గే అవకాశం ఉందంటున్న పౌల్ట్రీ వ్యాపారులు

7లో



రాజేంద్రనగర్ మండలంలోని అరంగల్‌లో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ.. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ టికెట్‌ను చూపుతున్న మహిళలు

రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని శనివారం నుంచి అమల్లోకి తీసుకురావడంతో అతివలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఈ పథకాన్ని శనివారం మధ్యాహ్నం సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించగా.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మధ్యాహ్నం 2 గంటల నుంచి అందుబాటులోకి వచ్చింది. ఆర్డినరీ, పల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా వయసుతో సంబంధం లేకుండా మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడికైనా వెళ్లి రావొచ్చు. కాగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు భారతిహోలీకేరి, నారాయణరెడ్డిలు మహాలక్ష్మి పథకం పోస్టర్లను ఆవిష్కరించి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం వారు బస్సుల్లో ప్రయాణించి మహిళలకు ఉచిత ప్రయాణ టికెట్లను అందజేశారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది డిపోల పరిధిలో ఈ ఉచిత ప్రయాణ సేవలు ప్రారంభమయ్యాయి. బస్సు ఎక్కగానే మహిళలకు జీరో టికెట్‌ను జారీ చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. అదేవిధంగా వికారాబాద్ జిల్లాలో ప్రతిరోజూ 45 వేల మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.

-షాబాద్, డిసెంబర్ 9



మహిళకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణ టికెట్‌ను అందిస్తున్న రంగారెడ్డి కలెక్టర్ భారతిహోలీకేరి

# బస్..జోష్

### మహాలక్ష్మి పథకం ప్రారంభం

- ఆర్డినరీ, పల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఫ్రీ జర్నీ
- రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది డిపోల్లో సేవలు షురూ
- వికారాబాద్ జిల్లాలో ప్రతిరోజూ 45 వేల మంది మహిళలకు ప్రయోజనం
- ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు

8లో



వృద్ధురాలికి మహాలక్ష్మి ఉచిత ప్రయాణ టికెట్‌ను అందిస్తున్న వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి